01ATP06F_01ATP06F.qxd 06-02-2023 PM 11:18 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 07 ఫిబ్రవరి 2023 పేజీలు : 04

ముఖ ఆధారిత హాజరు 100 శాతం ఎన్‌రోల్ కావాలి

అర్జీలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ముఖ ఆధారిత హాజరు 100 శాతం ఎన్‌రోల్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి జిల్లా అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోనిరెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో 273 అర్జీలను ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, డీఆర్ఓ గాయత్రిదేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, ఆర్డిఓ మధుసూధన్, జడ్పీసీఈఓ భాస్కర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అన్ని కార్యాలయాల్లో ముఖ ఆధారిత హాజరును విధానాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఇంకా జిల్లాలో ఎక్కువ శాతం శాఖలు ఈ విధానంలో ఎన్‌రోల్‌కాలేదన్నారు. వెంటనే వారంతా ముఖ ఆధారిత హాజరు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్టర్ కావాలన్నారు. ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. జెఎన్‌టియు, కాలేజీ ఎడ్యుకేషన్, హౌసింగ్, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్, అటవీ తదితర శాఖలు తమ సిబ్బందిని వెంటనే ఎన్‌రోల్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌మాట్లాడుతూ.. డిఓపెన్ కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాలు, పంచాయితీ రాజ్ పోలీస్, పశుసంవర్ధక, హౌసింగ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, సెబ్ రెవెన్యూ శాఖలకు సంబంధించి 15 అర్జీలను ఇంకా ఓపెన్ చేయలేదని, వాటిని వెంటనే ఓపెన్ చేసి నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు.

అర్జీదారుల నమ్మకాన్ని వమ్ము చేస్తే సహించేది లేదు



స్పందన అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త ప్రతినిధి:

గ్రామీణ ప్రాంతాల నుండి ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి తమ సమస్యలు పరిష్కారమౌతాయన్న నమ్మకంతో 'స్పందన' కార్యక్రమం నందు ప్రజలు అర్జీలు సమర్పిస్తుంటారని, అర్జీదారుల నమ్మకాన్ని వమ్ము చేస్తే ఏమాత్రం సహించేది లేదని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో కలెక్టర్ జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 173 అర్జీలను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో నవరత్నాలు పథకాల అమలులో భాగంగా గృహ నిర్మాణాలు, జాతీయ ఉపాధి హామీ, వివిధ అభివృద్ధిపనుల పురోగతిలపై తహశీల్దార్‌లు, ఆర్‌డిఓలు, మున్సిపల్ కమీషనర్లతో నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్ వెంకటరెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, సిపిఓ విజయ్‌కుమార్, డిపిఓ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని, గృహనిర్మాణాల్లో ఎటువంటి లోటుపాట్లకు తావివ్వరాదన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని, సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హల్త్ క్లీనిక్‌లు తదితర ప్రాధాన్యత ప్రభుత్వ భవనాలను వెంటనే వేగంగా పూర్తి చేయాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం క్రింద మంజూరు చేసిన పనులను వెంటనే మొదలుపెట్టాలన్నారు. ఆధార్ కార్డులను నూటికి నూరు శాతం తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలని, ఈ నెల 7వ తేదిన డివిజన్, మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాలల్లోను, డిగ్రీ కళాశాలల్లోను ఆధార్ కార్డు అనుసంధానం 100 శాతం నమోదు ప్రక్రియకు శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 15 తేదీన రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ టు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీర్‌శర్మ పర్యటన ఉంటుందని, వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున సమగ్ర నివేదికలతో సిద్ధంగా ఉండాలని, ఆయన గ్రామ, వార్డు స్థాయిలలో సచివాలయాలు సందర్శిస్తారన్నారు. అలాగే అధికారులు ముఖ ఆధారిత హాజరుకు 100 శాతం ఎన్రోల్‌మెంట్ కావాలన్నారు. ఇంకా జిల్లాలో ఎక్కువ శాతం శాఖలు ఈ విధానంలో ఎన్రోల్ కాలేదని, వెంటనే వారంతా ముఖ ఆధారిత హాజరు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని రిజిస్టర్ కవాలన్నారు. ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. కళాశాల ఎడ్యుకేషన్, హౌసింగ్, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్, అటవీ, ఆర్‌అండ్‌బి, ఎక్సైజ్ ఆడిట్, తదితర శాఖలు తమ సిబ్బందిని వెంటనే ఎన్రోల్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఇఓ మీనాక్షి, పంచాయతీరాజ్ శాఖ ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిఇ మురళీమోహన్, హౌసింగ్ అధికారి చంద్రమౌళీశ్వర్ రెడ్డి, డిఎంహెచ్ఓ కృష్ణారెడ్డి, డ్వామా పిడి రామాంజినేయులు, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, అగ్రికల్చర్ జిల్లా అధికారి సుబ్బారావు, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులను ప్రోత్సహించండి

జిల్లాలో వ్యవసాయంపై ఆధారపడిన అర్హులైన రైతులను తగినంతగా జిల్లా సహకార బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్లఓ జిల్లా సహకార బ్యాంకు ఛైర్మన్ లిఖిత, సిఇఓ రాంప్రసాద్, డిజిఎం సుఖదేవ్‌బాబు, రుణాల మేనేజర్ ప్రసాద్, వ్యవసాయ రంగ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ బ్యాంకు ద్వాఆర 2023-24 సంబంధించి రైతులకు రుణ సహాయం అందించే క్రమంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా జిల్లాలో వేరుశనగ పంటకు ఒక ఎకరాకు రూ.32 వేల మంజూరు చేయనున్నట్లు తీర్మాణించారు. అయితే మిగిలిన పంటలకు కూడా రుణాలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో రుణాలు పొందిన రైతులు తిరిగి చెల్లింపులు, అలాగే రెన్యువల్ అంశాల గురించి చర్చించారు. మార్చి 31లోగా రైతుల పంట రుణాలను రెన్యువల్ చేసుకొని ప్రభుత్వం ద్వారా పావలా వడ్డీ, 0 వడ్డీలు పొందే విధంగా సంసిద్ధంగా ఉండాలన్నారు.

అట్టహాసంగా మాజీ ఎమ్మెల్యే భీంరెడ్డి విగ్రహావిష్కరణ

- హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు

భీంరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, భీమా పార్కును ప్రారంభిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ భీంరెడ్డి విగ్రహావిష్కరణ అట్టహాసంగా జరిగింది. గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో పట్టణ శివారులోని కొనుకొండ్ల రోడ్డులో సోమవారం ఏర్పాటు చేసిన కార్య క్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. భీంరెడ్డి విగ్రహాన్ని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భగనులశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగసభను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ భీంరెడ్డితో తనకు పరిచయం లేకపోయినా ఎమ్మెల్యేగా హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిస్తే ఆప్యాయంగా పలకరించేవారన్నారు. ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా వుందన్నారు. భీంరెడ్డి కుటుంబం నుండి ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక శాసనమండలి సభ్యులు వుండడం అరుదుగా కనిపించే విషయమన్నారు. పంచపాండవుల్లాగా ఉన్నతమైన రాజకీయం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుతుందన్నారు. ప్రస్తుత వైకాపా పాలనలో గతంలోలాగా జన్మభూమి కమిటీలు లేవని అవినీతికి అవకాశం లేకుండా పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో తాము పనిచేస్తుండడం గర్వంగా వుందన్నారు. రెండు సంవత్సరాలు కరోనాతో రాష్ట్రం అతలాకుతలమైనా ఎక్కడా సంక్షేమ పథకాలు ఆపలేదని ఆయన పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి భీమాపార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా అసైన్డ్ భూముల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికశాఖామంత్రి గుమ్మనూరు జయరాం, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, ఎంఎల్‌సిలు శివరామిరెడ్డి, వెన్నపూస గోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సాయిప్రసాద్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

ఎమ్మెల్యే కేతిరెడ్డి పాదయాత్రకు పోటెత్తిన అభిమానం..

- అడుగడుగునా జన నీరాజనం - పాదయాత్రకు సంఘీభావం తెలిపిన మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు

పాదయాత్రలో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యేలు, మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమపాదయాత్ర మంగళవారం 9వ రోజు విజయవంతంగా సాగింది. పెద్దవడుగూరు మండల ంలోని చిత్రచేడు నుండి ప్రారంభమైన పాదయాత్ర చిట్టూరు, నాగలాపురం వీరన్నపల్లి గ్రామాల మీదుగా సాగింది. పాదయాత్రలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి అడుగడుగునా ప్రజలు నీరాజనం పలికారు. మహిళలు పెద్దసంఖ్యలో వచ్చి హారతులు పట్టి వీరతిలకం దిద్దారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యేకు పూలమాలలు వేస్తూ స్వాగతం పలికారు. ప్రభుత్వం నవరత్నాల ద్వారా ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఇంకా మిగిలి వున్న సమస్యలను తెలుసుకుని ఈ పాదయాత్రలో వాటిని పరిష్కరించుకుంటూ పాదయాత్ర చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె ఆపరేషన్ చేయించుకుని, రెండు మోకాళ్లకు శస్త్రచికిత్సలు చేయించుకున్నప్పటికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాదయాత్రను ఎంతో ఉత్సాహంగా కొనసాగిస్తున్నారని ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో గడపగడప కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా పూర్తి చేసి ప్రజాసంక్షేమ పాదయాత్ర పేరుతో చేస్తున్న ఈ పాదయాత్రకు ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు కేతిరెడ్డి పెద్దారెడ్డిని మరోమారు గెలిపిస్తాయన్నారు. ప్రజల ఆదరాభిమానాలు రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ప్రభుత్వానికి వున్నాయని వచ్చే ఎన్నికల్లో 175 స్థానాల్లో గెలుపుసాధించి మరోమారు వైసిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్యంగా గత ఎన్నికల్లో పెద్దవడుగూరు మండల ప్రజలు వైసిపి ప్రభుత్వానికి ఇచ్చిన మెజార్టీ కంటే రానున న్న ఎన్నికల్లో మరింత మెజార్టీ కట్టబెట్టేందుకు మండల ప్రజలు సిద్ధంగా వున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రా రెడ్డి, అహుడా చైర్మన్ మహాలక్ష్మీ శ్రీనివాస్, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, తాడిపత్రి మార్కెట్‌యార్డుచైర్మన్ హరినాథ్‌రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గూడూరు సూర్యనారాయణరెడ్డి, మండల వైసిపి కన్వీనర్ శరభారెడ్డి, జిల్లా అధికారప్రతినిధి పాశం రంగస్వామి, పార్లమెంట్‌యూత్ ప్రధాన కార్యదర్శి లక్కు రామచంద్రారెడ్డి, జెడ్‌పిటిసి భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి చితంబరరెడ్డి, బిసి నాయకులు వెంకటస్వామిగౌడ్, ప్రకాష్‌రెడ్డి, మధు రెడ్డి, పూల సాంబశివుడు, లక్షుంపల్లి రాంభూపాల్‌రెడ్డి, హరి, గోవర్ధన్‌రెడ్డి, కాసేపల్లి రామకృష్ణారెడ్డి, యువనాయకులు గూడూరు అజయ్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి మీడియా నియోజకవర్గం కార్యదర్శి బ్రహ్మరెడ్డి, శేషారెడ్డి, చిన్నవడుగూరు క్రిష్ణారెడ్డి, మధు, కొండూరు అమర్, దస్తగిరి, పూజారి శ్రీరాములు, చిట్టూరు భాస్కర్‌రెడ్డి, భూషణ్, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న పరిపాలన ఎలా ఉంది తల్లీ

- అక్క చెల్లెమ్మలను అడిగిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

- చెన్నేకొత్తపల్లి మండలం ఓబులంపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

ప్రజలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రతి ఇంటికీ ఆర్థిక లబ్ది జరిగింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల సాయం పొందారు. ఏయే పథకాల వల్ల ఎంత మేలు జరనిగిందో తెలియజేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మీ వద్దకు పంపాడు. జగనన్న పాలన ఎలా ఉంది తల్లీ అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అక్క చెల్లెమ్మలను అడిగారు. సోమవారం చెన్నేకొత్తపల్లి మండలం ఓబులంపల్లిగ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్లు, స్తానిక ప్రజా ప్రతినిధులతోకలిసి ఇంటింటా తిరిగిన ఎమ్మెల్యే వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆయా కుటుంబాలకు కలిగిన లబ్దిని తెలియజేశారు.

జగనన్న లేఔట్లలో రెవెన్యూ లీలలు

- అంతాకుమ్మక్కు అధికారుల జిమ్మక్కు

- ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు

అధికారులు పంపిణీ చేయకుండా ఉంచిన విలువైన ప్లాట్లు ఇవే...!

కొత్తచెరువు, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త

నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న మహోన్నత లక్ష్యానికి నేతలు, అధికారులే తూట్లు పొడుస్తున్నారు. జగనన్న లే ఔట్లలో ధనార్జనే ధ్యేయంగా నేతలందరూ కుమ్మక్కై అధికారుల జిమ్మిక్కులతో చేసిన అంతుచిక్కని రెవెన్యూ లీలలు ఆ 'వెంకటేశు'నికే ఎరుకాయే..! రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ళపట్టాల పంపిణీ మండల కేంద్రమైన కొత్తచెరువులో ప్రక్కదారి పట్టింది. ఆర్థిక, రాజకీయ బలం కలిగిన కొందరు బడాబాబులు మాత్రమే ఈ లే ఔట్లలో విలువైన ప్లాట్లు దక్కించుకున్నారంటే రెవెన్యూలో సాగిన మాయాజాలం ఏమిటో ఇట్టే అర్థమౌతుంది. కొత్తచెరువు గ్రామంలో ధర్మవరం, పెనుకొండలకు వెళ్ళే ప్రధాన రహదారులు మరియు నాగిరెడ్డి పల్లి గ్రామానికి వెళ్ళే రహదారి సమీపంలో అధికారులు మూడు జగనన్న లే ఔట్లు వేశారు. వీటిలో 861 ప్లాట్ల అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు అధికారులు సంసిద్ధం చేశారు. అందులో ఇప్పటి వరకు 838 మంది లబ్ధిదారులకు అందించగా, మిగిలినవి 23 మాత్రమే ఇంకా ఖాళీగా ఉన్నట్లు తెలుస్తున్నది. కానీ వాస్తవానికి ప్రాధాన్యత సంతరించుకున్న విలువైన ఇళ్ళ స్థలాలు కలిగిన ధర్మవరం రహదారిలోని లే ఔట్‌లో 34 పాట్లు అధికారులు గోప్యంగా ఉంచుకోవడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు. ధర్మవరం రహదారి ప్రక్కన ఉన్న లే ఔట్ అత్యంత ప్రధాన్యత కలిగిన విలువైన ప్లాట్లు కావడం మూలంగా అదే అదునుగా తీసుకున్న అధికారులు, నేతలు ప్లాట్ల డిమాండ్‌ను, ప్రజల ఆసక్తిని అవకాశంగా తీసుకొని అంగట్లో సరుకులుగా పెట్టి అందిన కాటికి దోచుకొని అర్హులకు, అనర్హులకు సైతం అందులో అవకాశం కల్పించారన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఎటువంటి అండదండ లేనటువంటి, ఆర్థిక స్థోమత లేనటువంటి నిరుపేదలైన, అర్హులైన లబ్ధిదారులు కాళ్ళరిగేలా అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు మాత్రం ఇక ఖాళీలు లేవని, మరోక చోట కొంటున్నామని, మళ్ళీ ప్రభుత్వం పంపిణీ చేసినప్పుడు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచిస్తూ నిరుపేదలకు మొండిచెయ్యి చూపుతున్నారన్న వాదనలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. ప్రాధాన్యత సంతరించుకున్నటువంటి ధర్మవరం రహదారి సమీపంలో ఉన్న లే ఔట్ల నందు అధికారుల అండదండలతో కొందరు పైరవీలు సాగిస్తూ పెద్ద మొత్తంలో పైకం చెల్లించే వారికే కట్టబెట్టే ప్రయత్నాలు సాగిస్తున్నారన్న వాదనలు లేకపోలేదు. అందుకు ఊతమిస్తూ కొంత మంది పునాదులు వేసుకొని ఉండడం చూస్తే పరిస్థితి ఏమిటో ఇట్టే అర్థమౌతుంది. దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్న చందంగా రెవెన్యూ అధికారులు, కొంత మంది ఇరుపార్టీల నేతలు కుమ్మక్కై అధికారుల జిమ్మిక్కులతో జగనన్న కాలనీల్లో అనర్హులను అందలమెక్కించి, అర్హులకు మొండి చెయ్యి చూపించడమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిబంధనలకు నీళ్ళోదిలి అధికార పార్టీ నేతలు అడ్డదిడ్డంగా పంచిపెట్టిన తీరు చూసి పలువురు విస్మయం చెందుతున్నారు. గతంలో ఇళ్ళ పట్టాలు పొందిన వారికి తిరిగి ఈ లే ఔట్‌లలో అవకాశం కల్పించడం వెనుక నేతలు, అధికారుల చొరవే కారణమని పలువురు వాపోతున్నారు. కొంత మంది నాయకులైతే తమకు, తమ కుటుంబ సభ్యులకు, తమ బంధువులకు అంటూ స్థానికంగాఉన్నా...వేరే ఇతర ప్రదేశాలలో నివాసముంటున్నవారికి అర్హత, అనర్హతలు చూడకుండా ఇంటి పట్టాలను పంపిణీ చేసి సరికొత్త రికార్డు సృష్టించారు. ఇందులో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగుల పేరిట సైతం పట్టాలు కేటాయించారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమౌతుంది. గతంలో వేణుగోపాల స్వామి మాన్యంలో ఇంటి పట్టాలను పొందిన వ్యక్తుల పేరు మీదనే మరో మారు ఆదే గుర్తింపు కార్డులతో తిరకాసులు సృష్టించి అందిన కాటికి ఆమ్యామ్యాలు పుచ్చుకొని ప్రస్తుత లే ఔట్లలో పట్టాలు ఇచ్చినట్లు బహాటంగానే చర్చ సాగుతోంది. ఎటువంటి అర్హతలేని వారికి నేతల అండదండలు, అధికారుల ఆశీస్సులే ఈ లే ఔట్లలో ప్లాట్లు పొందడానికి ప్రామాణికంగా మారాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో ఇంటి పట్టాలు పొంది, గ్రామంలో రెండు మూడు ఇళ్ళు లేదా, రెండు మూడు అంతస్తుల భవనాలు, ప్రభుత్వ ఉద్యోగాలు కలిగిన వారికే విలువైన ఇంటి ప్లాట్లను గుర్తించి మరీ కట్టబెట్టడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ లేఔట్లలో అక్రమాల భాగోతం త్రవ్వే కొద్ది వెలుగు చూస్తునే ఉన్నాయి.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంఎల్‌సి షేక్‌మహమ్మద్‌ఇక్బాల్ అన్నారు. రూరల్ మండలాలకు సంబంధించి గృహ సారథులకు పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో శిక్షణ కార్య క్రమంలో భాగంగా సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎల్‌సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికి అందేలా చూడాల్సిన బాధ్యత గృహసారథులపై వుందని ప్రతి ఇంటికి వెళ్లి అభిప్రాయసేకరణ చేపట్టాలని ఆయన తెలియచేశారు.

ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారు

హిందూపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోందని ఏపి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌతమ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ పట్టణంలోని స్టేట్‌బ్యాంకు వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ ఎఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ గతంలోనే మనీ ల్యాండింగ్ జరుగుతోందని దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని హెచ్చరించారన్నారు. కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదానీలకు దేశ సంపదను దోచిపెడుతోందన్నారు. ఎల్‌ఐసి, ఎస్‌ఐబిల్లోని పేదల సొమ్మును అక్రమంగా దారి మళ్లిస్తున్నారన్నారు. ఆదాని గ్రూపు అక్రమ వ్యాపారాలపై సిబిఐతో పాటు జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి సమగ్ర విచారణ జరిపించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టికె శ్రీధర్, సుధాకర్, నరసింహులు, శ్యాంకిరణ్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ఎంఎల్‌సికి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు సోమవారం ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ పట్టణంలోని శ్రీకంఠపురంలో వున్న ఝాన్సీ లక్ష్మీబాయి ప్రభుత్వ పాఠశాలలో డిగ్రీ కళాశాలకు నాలుగు గదులను కేటాయించినప్పటికి అది ప్రారంభానికి నోచుకోలేదన్నారు. పట్టణంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ప్రైవేటు కళాశాలల్లో ఫీజులు చెల్లించి చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి స్పందిస్తూ ఉన్నతాధికారులతో మాట్లాడి డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, హర్షకుమార్, భగత్ పాల్గొన్నారు.

ఘనంగా మాగోడు రంగనాథస్వామి రథోత్సవం

అగళి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

రథాన్ని పూలతో అలంకరించిన దృశ్యం

అగళి మండలానికి సరిహద్దులో ఉన్న కర్ణాటక రాష్ట్రం శిర తాలూకా మాగోడు రంగనాథస్వామి రథోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. మొదటి రోజు జలది కార్యక్రమం అనంతరం రెండవ రోజు మడి తేరు అనంతరం రంగనాథ స్వామి పెద్ద తేరును వైభవంగా నిర్వహించారు. ఈ స్వామికి ప్రత్యేకంగా తేరుపై పూలహారాలు వేయడం ఆనవాయితీ. వివిధ రకాల పూలతో సుందరంగా ఆలయం వారు అలంకరించడమే కాక, ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుంచి ఇన్ని కేజీల పూలను వేస్తామని మొక్కులు పెట్టుకుని మరీ భక్తులు టన్నుల కొద్ది, కేజీల కొద్ది పూలను తెచ్చి స్వామిపై వేయడం ఆ పేరుపై నుంచి పడిన హారాలను భక్తులు ప్రసాదంగా స్వీకరిస్తారు. పురోహితులు మడి తేరుకు పూజలు నిర్వహించి మంగళ హారతి ఇచ్చిన అనంతరం పెద్ద తేరును లాగడం ఆనవాయితీ. ఆ విధంగానే మడి తేరు కార్యక్రమాన్ని పెద్ద తేరు కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఇందులో పాల్గొంటే అనుకొన్న పనులు నెరవేరుతాయని, అంతా మంచే జరుగుతుందని దీర్ఘకాలిక రోగాలు నయం అవుతాయని భక్తుల విశ్వాసం. ఆ నమ్మకం మేరకే రథోత్సవంలో పాల్గొంటారు. ఆలయ మండపం వారు అన్నప్రసాద వితరణ చేశారు.

ఆమె రైతు బిడ్డ-ఎంబిబిఎస్‌లో అయితే మంచి దిట్ట

అగళి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మొదటి ర్యాంకు సాధించిన అంజలి

మండల కేంద్రమైన అగళికి చెందిన అంజలి విద్యను అభ్యసించడంలో ఎంబిబిఎస్ సాధించడంలో మంచి ప్రతిభకను కనబర్చింది. రైతులు మహేంద్ర ఉత్తమ రైతు, తల్లి అనిత. ఎలాగైనా నేను రైతుగా కష్టపడ్డానో నా కూతురుని ఎంబిబిఎస్ చదివించాలని కలలు గన్నాడు. తండ్రి ఆశయాలను నెరవేర్చాలన్న ఉద్దేశ్యంతో అంజలి కూడా మంచి ప్రతిభ కనబర్చింది. చైనా దేశంలో ఎంబిబిఎస్ మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించింది. జలీల్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్‌లో మంచి ప్రతిభ కనబర్చింది. అది పూర్తి అయిన అనంతరం ఫారిన్ మెడికల్ గ్రాడ్యూయేట్ ఎగ్జామ్ విదేశాల్లో ఎంబిబిఎస్ పూర్తి చేసినా కూడా స్వదేశంలో పెట్టే ఈ ఎగ్జామ్‌లో ఉత్తీర్ణురాలైతేనే ఎంబిబిఎస్ భారతదేశంలో అర్హత. సదరు పరీక్షలో మొదటి సారే మంచి ర్యాంకును సాధిచడంలో అంజలి ప్రతిభ అందరికీ తెలిసింది. రైతు బిడ్డ అగళి మండలంలో ఎంబిబిఎస్‌లో మంచి ప్రతిభ కనబర్చి తల్లిదండ్రులకు, మండలానికి మంచి పేరు తీసుకొచ్చినందుకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నాగుల ప్రతిష్టాపన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ

గుడిబండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

గుడిబండ మండల ఎర్రిదిలోని దేవరహట్టి గ్రామంలో నూతన నాగుల ప్రతిష్టాపన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, పట్టణ అధ్యక్షులు మనోహర్, మడకశిర మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, జిల్లా వీరశైవ అధ్యక్షులు దుర్గేష్, మాజీ సర్పంచు సన్న మారప్ప, మడకశిర మండల బిసి సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఆసుపత్రి మాజీ కమిటీ చైర్మన్ శివకుమార్, యువ నాయకులు హెచ్‌ఆర్ హట్టి శ్రీను, దాసేగౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ సిద్దగంగప్ప, ఫళారం రాజన్న, సార్వటప్పస్వామి, దేవరహట్టి మంజు, బంగెప్ప తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాం

-కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త ప్రతినిధి:

అంగన్‌వాడీలను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

జిల్లాలో వివిధ అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ హామీ ఇచ్చారు. సోమవారం పుట్టపర్తి ఆర్‌డిఓ కార్యాలయం ఆవరణంలో జిల్లాలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో పని చేసే వర్కర్లు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అంగన్ వాడీ వర్కర్లు సంతోషంగా పని చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని, పిల్లలు, గర్భవతులు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా ప్రతి సోమ మరియు శనివారం మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఐసిడిఎస్ పిడితో మీ సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించి పదోన్నతుల విషయంలో ప్రభుత్వం నిబంధనలు పాటించి పలు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, పుట్టపర్తి తహశీల్దార్, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ ఇవ్వండి

-జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తిరూరల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించి పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలని జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి సంబంధించి జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఏ ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయం పండిస్తున్నారు. ఏ మేరకు ఎన్ని మెట్రిక్ టన్నుల ఎగుమతి అవుతున్న అంశాలు గిట్టుబాటు ధర, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. టిటిడిలోని గో సంరక్షణ, గోఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న వేరుశనగ, వరి, చింతపండు, శనగ, కంది వంటి ఉత్పత్తులకు టిటిడి ద్వారా గిట్టుబాటు ధర చెల్లించే విధంగా కొనుగోలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీని ముఖ్య ఉద్దేశ్యం టిటిడికి అన్నప్రసాదాలు తయారీకి అవసరమైఔన విధంగా జిల్లా నుండి ప్రకృతిపంటల ఉత్పత్తుల సేకరణపై దృష్టి సారించడమేనని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్క్‌ఫెడ్ అధికారి గీతమ్మ, జిల్లా వ్యవసాయ శాఖ అదికారి వై.వి.సుబ్బారావు, డిఆర్‌డిఓ పిడి నరసయ్య, ఉద్యాన వన శాఖ అధికారి చంద్రశేఖర్, డిపిఎం లక్ష్మానాయక్, డిసిఓ కృష్ణ నాయక్, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రతో నారా లోకేష్ హ్యా నటుడిగా మార్పు

- రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

పశు సంచార వైద్య శాలను ప్రారంభిస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

టీడీపీ జాతీయ నాయకుడు, నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో హాస్య నటుడిగా రాష్ట్రప్రజల హృదయాలలో నిలుస్తున్నారని, రాప్తాడు నియోజకవర్గ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో పశు సంచార వైద్యశాలకు సంబంధించిన మొబైల్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో 104, అలాగే 108లు కొనసాగుతున్నాయని అదే విధంగా పశువులకు మెరుగైన సేవలు అందించడానికి, మరి ముఖ్యంగా పాడి పశువుల రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ఆయా గ్రామాలలోకి పశు సంచార వైద్య శాలకు సంబంధించిన మొబైల్ టీం వాహనం గ్రామాలలోకి వెళ్లి, అనారోగ్యంతో ఉన్న పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించి,పాడి రైతులకు సూచనలు, సలహాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇంతకు మునుపు ఒక వాహనాన్ని ఇచ్చారు. తిరిగి రెండవ దఫా ఇదే నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి మండలానికి కేటాయించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో ఆయన మాట తీరు, ఆయన వేషం, ఆయన నడకను రాష్ట్రప్రజలు చూసి నవ్వుకుంటున్నారని అన్నారు.యువగళం పాదయాత్ర ఎ క్కడ కూడా రాష్ట్ర ప్రజల కోసం చేస్తున్నట్లుగా లేదని, ప్రజల మనోభావాలను గెలవలేక పోతుందని అన్నారు. ఈ యువగళం పాదయాత్రతో నారా లోకేష్ హాస్య నటుడిగా ప్రజలలో ముద్ర వేయించుకుంటున్నారని అన్నారు. ఈపాదయాత్రకు ప్రజలు కరువయ్యారని కేవలం ఆయన భద్రతా సిబ్బంది మాత్రమే అగుపిస్తున్నారని అన్నారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు ప్రతి ఇంటికీ ఉద్యోగాన్ని ఇస్తానని నిరుద్యోగులకు మోసం చేసిన ఆయన వేషం మార్చుకుని యువత పక్షాన యువగళం పేరుతో పాదయాత్ర చేస్తుండడం శోచనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య శాఖ సిబ్బందితోపాటు ఎంపిపి మజ్జిగ అంలి, జడ్పిటిసి మెట్టు గోవిందరెడ్డి, కన్వీనర్ నర్సిరెడ్డి, సర్పంచు దనుశ్రీ, వైసీపీ నాయకులు ప్యాదిండి నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, మొండిగంట్ల ఓబిలేసు, మండల నరసింహులు, ఎస్‌టిడి శ్రీనివాసరెడ్డి, నారాయణస్వామి, పవన్‌కుమార్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ముత్తురాసి ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన మండల వైకాపా కన్వీనర్

లేపాక్షి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మంత్రి పెద్దిరెడ్డితో మండల వైకాపా కన్వీనర్

కర్నాటక సరిహద్దు బాగేపల్లి టోల్‌గేట్ వద్ద రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని లేపాక్షి మండల వైకాపా కన్వీనర్ నారాయణస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డికి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. అనంతరం లేపాక్షి మండల అభివృద్ధిపై మంత్రి పెద్దిరెడ్డితో కన్వీనర్ చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నేతలు పాల్గొన్నారు.

స్పెషల్ ఆధార్‌క్యాంపును సద్వినియోగం చేసుకోండి

అగళి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ఈ నెల 7 నుంచి 10వ తేది వరకు సచివాలయాల వారీగా ప్రత్యేకంగా ఆధార్‌క్యాంపు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపులో ఆధార్-ఫోన్ నెంబర్ అనుసంధానం పేర్లు తప్పులు ఉంటే సరిచేయడం, ఆధార్‌కాతా నెంబర్లు అనుసంధానం చేయడం, సర్టిఫికెట్‌లో తప్పులు దొర్లి ఉంటే సరిచేడయం, కొత్తగా ఆధార్‌కార్డులు తీయడం, ఆధార్ సమస్యకు పరిష్కార మార్గం ఈ ప్రత్యేక క్యాంపులో ఉంటుందని, ఆధార్ సమస్య ఉన్న వారు సచివాలయాలకు వెళ్లి పరిష్కరించుకోవాలని ఈ అవకాశాన్ని మండల ప్రజలు, విద్యార్థులు సద్వినియోగ ంచేసుకోవాలని ఎంపిడిఓ శ్రీనివాసరావు, డిజిటల్ అసిస్టెంట్ వీరేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ రమేష్ తెలిపారు.

వైకాపా నాయకుని కుమారుడు అకాల మృతి

- పరామర్శించిన ఎంఎల్‌ఏ కేతిరెడ్డి

కిషన్‌చౌదరి ఫైల్‌ఫోటో

కిషన్‌చౌదరి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్‌ఏ

బత్తలపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండలంలోని డి.చెర్లోపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు చల్లా రంగా నాయుడి కుమారుడు చల్లా కిషన్‌చౌదరి(22)అకాల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గ్రామానికి చేరుకుని మృతునికి నివాళులర్పించారు. వివరాలలోకి వెళితే గ్రామానికి చెందిన రంగానాయుడు, రత్నమ్మ దంపతులకు కిషన్‌చౌదరి, తారక్‌రామ్‌చౌదరి ఇద్దరు కుమారులు. కిషన్‌చౌదరి డిగ్రీ పూర్తి చేసుకుని బెంగుళూరులో కోచింగ్ తీసుకునేందుకు ఆదివారం అనంతపురం నుంచి బయలుదేరేందుకు సిద్ధమయ్యారు. రాత్రి అన్ని ఏర్పాట్లు చేసుకుని సోమవారం వెళ్లాలని నిశ్చయించుకున్నారు. ఇంతలో రాత్రి ఫిట్స్‌తో పాటు గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించే లోపు మృతి చెందినట్లు తెలిపారు. దీంతో మృతదేహాన్ని స్వగ్రామానికి చేర్చారు. విషయం తెలుసుకున్న ఎంఎల్‌ఏ గ్రామానికి చేరుకుని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంభ సభ్యులను పరామర్శించారు. ఎంఎల్‌ఏ వెంట వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపిపి వెంగళరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు చల్లా శ్రీరాములు, చల్లా క్రిష్ణమనాయుడు, మండల కన్వీనర్ బయపరెడ్డి, పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డి పోటీలకు బత్తలపల్లి విద్యార్థులు

బత్తలపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి కబడ్డి పోటీలకు బత్తలపల్లి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం నాగరత్నమ్మ, పిఈటి లాల్‌బాషాలు తెలిపారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ విజయనగరంలో జరిగిన కబడ్డి పోటీలలో యు. వెంకటప్రసాదు(9వ తరగతి), ఆర్చరీలో 10వ తరగతి విద్యార్థి కార్తీక్ ఎంపిక అయ్యారు. అదే విధంగా చిత్తూరులో జరిగిన పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు 6వ తరగతి అరవింద్ ఎంపికైనారు. ఆదివారం జరిగిన డిస్ట్రిక్ లెవల్‌క్లబ్ టోర్నమెంటుస్థాయి పోటీలో బత్తలపల్లి పాఠశాలతో పాటు ఎంజేపి రెండు పాఠశాలలు కలసి ఒక జట్టుగా ఏర్పడి ప్రథమస్థానం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోటీలకు ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం, పిఈటితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు..

ఆర్డీటిలో ఏరియాస్థాయి క్విజ్ పోటీలు

బత్తలపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

క్విజ్ పోటీలో బహుమతి పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మండలకేంద్రంలోని ఆర్డీటి ఫీల్డ్ కార్యాలయ ంలో సోమవారం ఏరియా స్థాయి క్విజ్ ఫెస్టివల్ నిర్వహించినట్లు ఏటిఎల్ రుక్మాంగద తెలిపారు. ఈ పోటీలలో 20మంది విద్యార్థులతో 5టీములు పాల్గొన్నాయన్నారు. ఈ క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి పోట్లమర్రి టీమ్ గెలుపొందినట్లు ఏటిఎల్ తెలిపారు. అదేవిధంగా ద్వితియ బహుమతిని తాడిమర్రి మండల టీమ్‌లు దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ రెండు టీమ్‌లు ఫిబ్రవరి 28న బత్తలపల్లిలో జరిగే రీజనల్‌స్థాయి పోటీలలో పాల్గొంటాయన్నారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజేపి పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు కిషోర్, రవి, ఆర్డీటి సిబ్బంది వెంకటేశు, లక్ష్మినారాయణ, నాగరాజు, తిమ్మరాజు, శివాజి, సంఘం బడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం ఆర్‌ఓ ప్లాంట్ వితరణ

హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతున్న వార్డెన్

పెనుకొండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

విద్యార్థులకు రక్షిత మంచి నీరు అందించడం కోంస సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండి, సీఈఓ ఎంవి రావు ఆర్‌ఓ ప్లాంట్‌ను వితరణ చేశారు. పెనుకొండలో ఉన్న బిసి వెల్ఫేర్ బాయ్స్ రెసిడెన్షియల్ హాస్టల్, పెనుకొండ ప్రిన్సిపాల్, స్టాఫ్, విద్యార్థులకు, హాస్టల్‌లోని తాగునీటి సమస్యను సాహిత్య గగన్ మహల్ సంస్థ అధ్యక్షులు న్యాయవాది ప్రతాప్‌రెడ్డి దృష్టకి తీసుకొని పోయారు. ఈ విషయంపై ప్రతాప్‌రెడ్డి యం.వి.రావుకు త్రాగునీటి సమస్యను వివరించారు. దీంతో ఆయన తక్షణ స్పందించి 500 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు అంగీకరించారు. ఈ ప్లాంట్‌ను కార్పోరేట్ సోషియల్ రెస్పాన్సిబులిటీ కింద సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సెంట్ బ్యాంకు హోంలోన్ ఫైనాన్స్ లిమిటెడ్ నిధులు మంజూరు చేసింది.

ఆలయం హుండీ లెక్కింపు

లేపాక్షి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

పర్యాటక కేంద్రమైన లేపాక్షి దుర్గా, పావనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో సోమవారం ఆలయ పర్యవేక్షణ అధికారి ఇన్‌స్పెక్టర్ బి.నరసింహరాజులు, ఆలయ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ నరసింహమూర్తి పరిశీలనలో గ్రామస్తులు హుండీని లెక్కించారు. ఈ సందర్భంగా 114 రోజులకు గాను 3,13,875 రూపాయల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు రామాంజినేయులు, రవి, గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దొడగట్టమ్మకు విశేష పూజలు

అమరాపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

దొడగట్టమ్మ దేవికి విశేష పూజల దృశ్యం

మండల పరిధిలోని ఆలుకూరు గ్రామంలో నున్న దొడగట్టమ్మ దేవికి గ్రామ ప్రజలు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గురుదేవప్ప, కార్యదర్శి పేలుబండల రామన్నల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు విశేష పూజా కార్యక్రమాలను మొక్కుబడులు ఉన్న భక్తులు నిర్వహించారు. హలుకూరు గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు నాగన్న దేవాలయానికి కావాల్సిన నిత్య అన్నదానం నిర్వహించడానికి పాత్రలను సహాయంగా దేవాలయానికి విరాళంగా అందజేసినట్లు ఈ సందర్భంగా అతనికి దేవాలయ కమిటి తరుపున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ్తులు పెద్ద ఎత్తున విచ్చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యం కొరకే అదనపు బస్సులు

- మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు

నూతన బస్సులను ప్రారంభిస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్లు

ధర్మవరం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ప్రజల సౌకర్యం కొరకు అదనంగా మూడు బస్సులు ప్రారంభించడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్లు పెనుజూరు నాగరాజు, భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆర్టిసి డిపోలో పులివెందులకు, రెండు బస్సులు, అనంతపురంకు ఒకటి, మొత్తం మూడు నూతన బస్సులను చైర్మన్, వైస్ చైర్మన్‌లు రిబ్బన్ క్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం దూర ప్రాంతాలకు కూడా బస్సుల ఏర్పాటు, రిజర్వేషన్ సౌకర్యం కూడా కలదని తెలిపారు. అదే విధంగా విజయవాడకు, బెంగుళూరుకు బస్సులు నడపాలని, ఎంతో మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, ధర్మవరం నుంచి అధికంగా ప్రయాణిస్తున్నందున, తొందరగా ఈ రెండు ఊర్లకు బస్సులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిపో మేనేజర్‌కు సూచించారు. అనంతరం డిపో మేనేజర్ మోతిలాల్‌నాయక్, అధికారులు, సిబ్బంది చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, రాయపాటి రామకృష్ణ, గోరకాటి పురుషోత్తంరెడ్డి, జెసిబి రమణ, వైఎస్ఆర్‌సిపి నాయకులు కత్తె పెద్దన్న, ఎస్సీ బాషా, మాజీ కౌన్సిలర్ ఉడుముల రామచంద్ర, ఆర్టిసి ఉద్యోగులు ప్రేమ్‌కుమార్, ఓబులేసు, మధు, గోపాల్ సివిఆర్‌రెడ్డి, సుమోశీన, నాగార్జునరెడ్డి, ముస్తఫా, ఎస్.బాబు, రామకృష్ణ, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

సజావుగా మార్కెట్ షెడ్లు బహిరంగ వేలం

ధర్మవరం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

కర్నూలులో కెఆర్ఎంబి కార్యాలయం ఏర్పాటు చేయాలి

అనంతపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త బ్యూరో

ఏపి విభజన చట్టంలో తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణానది నీటి అంశాల నిరన్వహణ కోసం కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యా లయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయాలని ఏపి అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి సభ్యులు కోరారు. ఈ మేరకు అటవీ, ఇంధన, ఐటి శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి రాప్తాడులో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోదావరి బోర్డు కేంద్రం స్థానంపై తెలంగాణ, కృష్ణానది బోర్డు కేంద్రం స్థానంపై ఏపి ప్రభుత్వం నిర్ణయం తీసుకునే హక్కును విభజన చట్టం కల్పించిందన్నారు. ఈ నేపథ్యంలో కెఆర్ఎంబి బోర్డు కార్యాల యం ఏర్పాటు విషయమై తీవ్రమైన చర్చ జరుగుతోంద న్నారు. ఐదు రాష్ట్రాల మధ్య శ్రీశైలం ప్రాజెక్టు అత్యంత కీలకమైందని, అనేక వివాదాలకు కారణమ వుతున్న శ్రీశైలం బ్యాక్ వాటర్ తదితర కీలక అంశాల పర్యవేక్షణకు బోర్డు కార్యాలయం కర్నూలు కేంద్రంగా ఉండటం సమంజసమన్నారు. లేని పక్షంలో రాయల సీమ ప్రజలు ప్రభుత్వంపై ప్రజలు వ్యతి రేకత ఎక్కువ అవుతు ందన్నారు. తక్షణ మే రాష్ట్ర ప్రభుత్వం కృష్ణానది యాజ మాన్య భవనం బోర్డు కార్యాలయా న్ని కర్నూలులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. మంత్రిని కలిసిన వారి లో అభివృద్ధి వికే ంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ, సి.హనుమన్న, కోశాధికారి గాజుల వెంకటసుబ్బయ్య (లలితకళా పరిషత్ చైర్మన్), జాయింట్ సెక్రెటరీ, సీనియర్ జర్నలిస్టు కెపి కుమార్, ఉపాధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివా సరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న అభివృద్ధి సాధన సమితి నేతలు

కన్నుల పండువగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం

పామిడి, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త

శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం నందు దేవస్థానం ధర్మకర్తల మండలి కమి టీ సభ్యులు, శివదీక్ష స్వాముల ఆధ్వర్యంలో సోమవారం శ్రీ ప్రసన్న పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్స వం వేలాదిమంది భక్తుల మధ్య కన్నుల పండువగా సాగింది. దేవస్థానం వేదపండితులు శ్రీ ప్రసన్న పార వతీ శ్రీ భోగేశ్వర స్వాముల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంక రించి వేదమంత్రాలను వల్లిస్తూ శాస్త్రోక్తంగా కళ్యాణోత్స వాన్ని చేపట్టా రు. కళ్యాణోత్సవానికి విరివిగా తరళివ చ్చిన భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టి స్వాముల వారి కృపకు పాత్రులవుతూ తీర్థ ప్రసాదాలను స్వీకరిం చారు. శ్రీ ప్రసన్న పార్వతీ శ్రీ భోగేశ్వరస్వాముల ను దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల రద్దీతో దేవాలయం కిటకి టలాడింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకా ర్యక్రమంలో ఆలయ ఈఓ విజయ్ కుమార్, ధర్మకర్తల మం డలి కమిటీ చైర్మ న్ చైర్మెన్ మురళీ ధరగుప్తా, సభ్యులు కే.సి.నారాయణమూర్తి, వెంకట్రాముడు, కవిత, భాస్కర్‌రెడ్డి, యంగమ్మ, అర్చకులు సోమశేఖర్‌శర్మ, రాముస్వామి, అనీల్ స్వామి, చంద్రస్వామి, శివదీక్ష స్వాములు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు.

ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ భారీ ఎత్తున నిరసన

అనంతపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త బ్యూరో

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు గిడుగు రు ద్రరాజు పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి అధ్యఓతన జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి సాయి నగర్‌లో ఉన్న భారతీయ స్టేట్ బ్యాంకు కార్యాలయం వరకు పార్టీ శ్రేణులు నాయకులు ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీకి వ్యతిరే కంగా నినాదాలు చేస్తూ హెడెన్ బర్గ్ నివేదికను ఆధారంగా తీసుకుని జాయింట్ ప్లామెంటరీ పార్టీ కమిటీ ఎంక్వైరీ వేయాలని సుప్రీం కోర్టు ధర్మాస నంతో విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ స్టేట్ బ్యాంకు కార్యాలయం దగ్గర నిరసన చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు దాదాగాంధీ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను దేశ అభివృద్ధిని గాలికి వదిలేసి ఇద్దరు ప్రైవేట్ కార్పోరేట్ వ్యక్తులకు కొమ్ముకాస్తూ పేద మధ్య తరగతి ప్రజలు పొదుపుగా దాచుకున్న డబ్బును అడ్డదారిలో ఎల్ఐసి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇతర రంగా బ్యాంకుల ద్వారా బలవంతంగా ఆదాని కంపెనీలలో భారీ ఎత్తున పెట్టుబడి పెట్టించిందన్నారు. భారతీయ జనతాపార్టీ ఇటువంటి విధానాలను వ్యతిరేకిస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమి టీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల భారతీయ స్టేట్ బ్యాంకులో నిరసన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిఎంట్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు రామ్‌చరణ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి వడ్ల ఆంజినేయులు, రైతు కిసాన్, జిల్లా అధ్యక్షులు వైఆర్ కృష్ణ, జిల్లా సెక్రెటరీ అబ్బాస్, రాష్ట్ర నాయకులు చెన్నప్ప, మైనార్టీజిల్లా అధ్యక్షులు సేవాదళ్ అధ్యక్షులు నజీర్ అహ్మద్, నగర మైనార్టీ అధ్యక్షులు శర్మాస్‌వలి, మహిళా నాయకురాలు కవిత, రాప్తాడు నాయకులు గోవిందు, ఇతర నాయ కులు కార్యకర్తలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

.పేదల పథకాలు రద్దు చేస్తే సీఎం జగన్‌ను కోర్టు దోషిగా నిలబెడతాం - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

అనంతపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త బ్యూరో

జగనన్న ఇళ్ల లబ్దిదారులకిచ్చిన పట్టాలు, పథకాలు ఏ ఒక్కటి రద్దు చేసినా సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని హై కోర్టు దోషిగా నిలబెడతామని అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళతామని సిపిఐ రాష్ట్ర కార్దయర్శి వర్గ సభ్యుడు జగదీష్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం జగనన్న ఇళ్ల నిర్మాణానికి లక్షా ఎనభై వేలు చాలదని 5 లక్షల రూపాయలు కేటాయించాలని, ఇసుక, కంకర, సిమెంట్, ఇనుము తదితర నిత్యావసర వస్తువులు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు జిల్లా కలెక్టరేట్ ఎదుట అనంతపురం అర్బన్, రాప్తాడు, శింగనమల నియోజకవర్గాల నుంచి వచ్చిన వేలాది మంది లబ్దిదారుల మమేకంతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అర్బన్ నియోజ కవర్గం కార్యదర ఇశ శ్రీరాములు, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మానికి జగదీష్ సహా జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శిభిరం వద్దకు వచ్చిన జిల్లా కలెక్టరేట్ సూపరింటెండెంట్ తిరుమల రెడ్డికి సిపిఐ నేలు లబ్దిదారుల అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారా యణస్వామి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ తదితరులు

ఇల్లు-ఇళ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం - అనంతపురం తహశీల్దారు హామీ

అనంతపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త బ్యూరో

ఫిబ్రవరి నెల 1, 2 తేదీలలో కలెక్టర్ ఆఫీస్ వద్ద 30 గటలపాటు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సత్యాగ్రహం చేసిన సందర్భంగా ఆర్డిఓ చెప్పిన మాట ప్రకారం సోమవారం సిపిఎం పార్టీ వారితో ప్రత్యేకంగా గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రీవెన్స్‌లో సిపిఎం పార్టీ 1వ నగర కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దారుని కలిసి ఇళ్ల పట్టాల సమస్యలతోపాటు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తహశీల్దారుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ.. శ్రీశ్రీ నగర్‌కు తొందరలోనే ఇంటి స్థలాలు ఇస్తామని, అదే విధంగా ప్రభుత్వ స్థలాలలో పేదలు వేసుకున్న గుడిసెలను పరిశీలించి అర్హులైన టువంటి వారికి స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మన్నీల గ్రామంలో పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి స్థలాలు చూపించలేదని తహశీల్దారుని అడగగా వెంటనే స్పందించి విఆర్ఓతో మాట్లాడి స్థలాన్ని రెండు రోజులలోపల పేదలకు చూపించాలని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ 1వ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. ఆర్డిఓ చెప్పిన మాట ప్రకారం గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపార. అదే విధంగా తహశీల్దారు సోమవా రం సమస్యల పట్ల సానుకూలంగా స్పందించినందుకు సిపిఎం పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర నాయకులు మన్నీల రామాం జి, ప్రకాష్, వలీ, మసూద్, బాబు, జీవ, ఎన్టీఆర్ శీను, ఆటో యూనియన్ శివ, వన్నూరు, పాండు, ఎస్కే మహ్మద్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుతో మాట్లాడుతున్న దృశ్యం

పంట నమోదు చేసుకున్న రైతులందరూ ఈకెవైసి చేయించుకోవాలి - కౌలు రైతులందరూ కౌలు రైతు కార్డులు పొందాలి - మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ

శింగనమల, ఫిబ్రవరి 6ప్రభాతవార్త

రబి సీజన్‌లో పంట సాగు చేసిన రైతులందరూ సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో పంట నమోదు చేసుకుని కచ్చితంగా ఇకెవైసి నమోదు చేసుకోవాలని ఏఓ చిన్నమ్మ పేర్కొన్నారు. సోమవారం ఆమె మండల పరిధిలోని పెరవలి చక్రాయుపేట రైతు భరోసా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించి పంట నమోదు చేసుకున్న రైతులందరూ కచ్చితంగా ఇకెవైసి చేయించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పెరవలి గ్రామ ంలో పప్పువనగ పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎ, విఆర్ఏ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో ప్రత్యేకంగా మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా కౌలు భూములు సాగు చేస్తున్న రైతులందరూ కౌలు రైతు కార్డులు కచ్చితంగా పొందాలని సంబంధిత విఆర్ఓను సంప్రదించి భూమి యజమాని ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుబుక్కు జెరాక్స్, కౌలు రైతు ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటో అందజేస్తే తక్షణమే కౌలు రైతు కార్డును మంజూరు చేస్తామని, ఈ కార్డు 12 నెలల వరకు చెల్లుబాటు అవుతుందని, ఈ 12నెలల కాలంలో ప్రభుత్వం ప్రకటించే రైతు భరోసా పథకం, పంట నష్ట పరిహారం, ఇన్సురెన్స్ తదితర అనేక సంక్షేమ పథకాలకు అర్హులు అవుతార న్నారు. కావున కౌలు రైతులు నష్టపో కుండా భూ యజమాను లను ఒప్పించి కార్డులను పొందాలని ఆమె తెలిపారు.

పంట కోత ప్రయోగం చేస్తున్న ఏవో చిన్నమ్మ

టిడిపి అంటేనే డ్రామా కంపెనీ - వాళ్ల పార్టీ వారికే కండువాలు కప్పుకుని నాయీబ్రాహ్మణులు చేరారంటూ ప్రకటనలు - రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 6ప్రభాతవార్త

టిడిపి అంటేనే డ్రామా కంపెనీ అనడానికి నిదర్శనంగా వారి పార్టీ నేతలకే కండువాలు కప్పుకుని నాయీబ్రాహ్మణులు టీడీపీలో చేరారని ప్రచారం చేస్తున్నారని, నాయీ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు విమర్శించారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో నాయీబ్రాహ్మణులు టిడిపిలో చేరారని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి కొందరికి రెండు రోజుల క్రితం కండువాలు కప్పారన్నారు. అయితే కండు వాలు కప్పుకున్న మల్లికార్జున, లింగమయ్యలు టీడీపీ వారేనని 2019 ఎన్నికల్లో ప్రభాకర్ చౌదరి తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఫోటోలను ఈ సందర్భంగా ఆయన విలేకర్లకు చూపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయీబ్రాహ్మణులకు అందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల నాయీబ్రాహ్మణులంతా వైసీపీ వెంటనే ఉన్నారన్నారు. కేవలం ప్రజలను మభ్య పెట్టేందుకు టీడీపీ నేతలకే కండువాలు కప్పి టీడీపీలో చేరారని ప్రచారం చేసుకోవడం హాస్యా స్పందంగా ఉందన్నారు. నా యీబ్రాహ్మణులు ఎవరూ టీడీపీని నమ్మే పరిస్థితి లేదని గతంలో టీడీపీ అధినేత చంద్రబాబునా యుడు నాయీబ్రాహ్మణ నేతలను తోకలు కత్తిరి స్తానంటూ చేసిన వ్యాఖ్యలు ఎవరూ మర్చిపోలేదన్నారు. టీడీపీ నేతలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు ఎవరూ విశ్వసించే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా ఇలాంటి అసత్యపు ప్రచారాలు మానుకోవాలని ఆయన సూచించారు. అనంతపురం నగరంలో నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి కృషి చేస్తున్నారని, నగరంలోని నాయీబ్రాహ్మణులు ఎవరు టీడీపీలోకి వెళ్లే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు.

శ్రీనివాసులు

కబ్జాకు గురైన వికలాంగుల ఇంటి స్థలాలను ఇప్పించండి - విహెచ్‌పిఎస్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

అనంతపురం పట్టణంలోని కక్కలపల్లి గ్రామ పంచాయితీ సర్వే నెంబర్ 213లో వికలాంగులకు దాదాపుగా 80 మంది కుటుంబాలకు ఇంటి స్థలాలు ఇస్తూ పట్టాలు ఇవ్వడం జరిగిందని అయితే అక్కడ కొంత మంది కబ్జాదారులు కబ్జా చేసి వికలాంగులను వికలాంగులను అడ్డుకుంటున్నారని వికలాంగుల స్థలాలన్నీ కబ్జాదారుల చేతుల్లో ఉన్నాయని తక్షణమే వికలాంగుల కాలనీని రీ సర్వే చేసి కబ్జాకు గురైనటువంటి స్థలాలను వెలికి తీసి ఆ స్థలాలను వికలాంగులకే ఇచ్చి రోడ్లు కరెంటు అన్ని సదుపాయాలతో ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వికలాంగుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని స్థలాలను అన్యాక్రాం తమైనటువంటి స్థలాలను తక్షణమే రీ సెర్వ్ చేసి వికలాంగులకు ఇచ్చి అన్ని విధాలా ఆదుకోవాలని విహెచ్‌పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న, ఎంఎస్‌పి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సామ్రాట్ మధు, విహెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తిప్పేస్వామి, పుట్టపర్తి జిల్లా అధ్యక్షులు సూరప్ప, విహెచ్‌పి ఎస్ నాయకులు నాగరాజ్, సిద్దయ్య తదితరులు కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు.

వినతిపత్రం అందజేస్తున్న విహెచ్‌పిఎస్ నాయకులు

కర్ణాటకకు తరలిస్తున్న 36.40 క్వింటాళ్లప్రజా పంపిణీ బియ్యం పట్టి వేత

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఒక అశోక్ లెయిలాండ్ గూడ్స్ క్యారి యర్ నెం.39-టిఎస్-868 డ్రైవర్‌ను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకుని అనంతపురం నాల్గవ పట్టణ పోలీసులకు అప్పగిం చారు. ఇన్‌చార్జ్ ఎస్పీ కె.తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు వి అండ్ ఇ డిఎస్పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ పి.శేషగిరి, డిసిటిఓ విజయ లక్ష్మి, మహబూబ్‌బాషా, సిఎస్‌డిటిలకు రాబడిన సమాచారంతో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు అనంతపుంర టౌన్ అండ్ జిల్లాలోని కళ్యాణదుర్గం సర్కిల్ వద్ద దాడులు నిర్వహించి పై తెలిపిన వాహనములు, 36.40 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యంను సీజ్ చేయడం జరిగింది. సి.ముత్యా లు(43) సన్/ఆఫ్ చాకలి పుల్లన్న, విన్సెన్ట్ ఫెర్రర్ కాలనీ, అనంతపురంను డ్రైవర్, ఎం.హరికృష్ణ సన్/ఆఫ్ మజ్జిగ వెంకట రాముడు, వేపకుంట (వి), కనగానపల్లి మండలంను బియ్యం యజమానిగా, కుటాల నారాయణస్వామి సన్/ఆఫ్ కె.వేమన్నను వాహన యజమానిగా గుర్తించడమైం దన్నారు. ప్రజా పంపిణీ బియ్యంను సేకరి ంచి పావగడ, కర్ణాటక రాష్ట్రంలోని బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయి ంచాల నే ఉద్దేశ యంతో అక్రమంగా తరలి స్తున్న ట్లు విచారణలో తేలిందన్నారు. ఇసి చట్టం 1955లోని 6(ఎ) ప్రకారం తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం, పైన పేర్కొన్న ముగ్గురు నింధితులపై క్రిమినల్ కేసు నమోదు చేయించడమైందన్నారు.

అక్రమంగా తరలిస్తున్న బియ్యం చూపుతున్న పోలీసులు

అద్భుత ఫలితాలు సాధిస్తున్న అనంతపురం పోలీస్ లైబ్రేరీ

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీస్‌శాఖ నిర్వహిస్తున్న పోలీస్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్ కమ్ డిజిటల్ లైబ్రేరీ అద్భుత షత్ఫలితాలు సాధిస్తోంది. జిల్లాఎస్పీ డా.పక్కీరప్ప కాగినెల్లిమంచి సంకల్పంతో ప్రారంభించిన అనతి కాలంలోనే ఈ లైబ్రేరీ నిరుద్యోగ అభ్యర్థుల జీవితాల్లో వెలుగులు నింపుతూ.. విజయాలు సాధిస్తూ మార్గదర్శకంగా నిలుస్తోంది. పోలీస్‌కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీక్షల్లో 94 మంది అభ్యర్థులు ఈవెంట్స్, తదితర పరీక్షలకు ఎంపికయ్యారు. ముగ్గురు బ్యాంకు ఉద్యోగాలు సాధించారు. ఇటీవల జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో ముగ్గురు ప్రిలీమ్స్ క్వాలిఫై అయ్యి మెయిన్స్‌కు సెలెక్ట్ అయ్యారు. యుపిఎస్‌సి-2022 సివిల్స్ పరీక్షల్లో ఒకరు ప్రిలిమ్స్ కూడా క్వాలిఫై కావడం విశేషం. జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు స్థానిక ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో త్రీ టౌన్ సిఐ కత్తి శ్రీనివాసులు ఆ ధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక తని ఖీలు నిర్వహించారు. ప్రయాణికుల కు అసౌకర్యం కలగకుండా అనుమానమున్న వ్యక్తులు, ప్రయాణికుల బ్యాగులు, లగేజీలను చెక్ చేశారు. బ్యాగు లిప్టింగ్ ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండాల ని సూచించారు.

లైబ్రేరీని ప్రారంభిస్తున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

ఏఐఎస్ఏ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 6ప్రభాతవార్త

ఆల్ ఇండియా స్టూడెంట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు మోడల్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి అబ్దుల్ ఆలం అధ్యక్షతన అనంతపురం నగరంలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ పాఠశాలలో మోడల్ టెస్ట్‌కి సంబంధించిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాఠశాల హెచ్ఎం ప్రకాష్, నలంద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఖాజీబాబు, ఎస్ఆర్ఐ జూనియర్ కళాశాల చైర్మన్ విశ్వనాథ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వీరేంద్రప్రసాద్, ప్రజా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్, తరిమెల నాగిరెడ్డి, రైతు పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు నాగభూషణం, మాజీ విద్యార్థి నాయకుడు లక్ష్మినా రాయణ, యువజన నాయకులు కసాపురం ఆంజినేయులు, జనసేన నాయ కులు వడ్డే వెంకటేష్, పాల్గొని మోడల్ టెస్ట్ క్యూస్టన్ పేపర్‌ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. విద్యార్థుల సమస్యలపై పోరాటమే కాకుండా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా విద్యార్థులు మంచి మా ర్కులు సాధించాలనే ఉద్దేశ్యంతో ఈ మోడల్ టెస్ట్ నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాఉ పాధ్య క్షులు ప్రతిభాభారతి, జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, నాయకులు శ్రీకాంత్, పవన్, గణేష్, పిడిఎస్యు నగర అధ్యక్షులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ టెస్టు పేపర్లను విడుదల చేస్తున్న దృశ్యం

సప్లిమెంటరీ పరీక్షలు వ్రాసుకునేందుకు అనుమతి కల్పించాలి

ఎస్కేయూ,

ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవి ద్యాలయ పరిధిలో డిగ్రీ చదు వుతున్న విద్యార్థులకు, ఇయర్ వైజ్, సెమిస్టర్ వైజ్ విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షల కు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం, ఎందుకటే ఇంకా చాలా మంది విద్యార్థులు, ఒకటి రెండు సబ్జెక్టుల్లో మిఇలిపోయాయి. దీంతో వారు డిగ్రీ సర్టిఫికెట్ తీసుకోలేక పోతున్నారు. కావు న వారందరిని దృష్టిలో పెట్టుకుని మాన వతా దృక్పథంతో వారికి సప్లిమె ంటరీ పరీక్షలు వ్రాసుకునేందుకు అవకాశం కల్పించాలని ఎవల్యూషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమణకి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ శ్రీరామ్‌నాయక్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి విద్యార్థి నాయకు లు పి.హేమంత్‌కుమార్, బీదాల జయచం ద్రరెడ్డి, సంగాల, మధు, దినేష్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

యూనిఫైడ్ కౌన్సిల్ సెకండ్ లెవెల్‌కి శ్రీ చైతన్య విద్యార్థుల ఎంపిక

అనంతపురం న్యూటౌన్,

ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

స్థానిక కోర్టురోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న ఏడవ తరగతికి చెందిన బురహానుద్దీన్, ఆరవ తరగతికి చెందిన లీలా చేతన్ అక్టోబర్‌లో యూనిఫైడ్ కౌన్సిల్ వారు నిర్వహించిన లెవెల్ వన్ పరీక్షలో నెగ్గి రెండవ లెవెల్‌కు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్‌లు రుషిబాల అప్పలనాయుడు, ఏఓ గోపాల్ పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఏజీఎం సుబ్బారావు

ఎన్‌డిపిఎస్(గంజాయి)కేసులో ఒకరికి మూడేళ్ల జైలు శిక్ష రూ.10వేలు జరిమానా విధింపు

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

గుమ్మఘట్ట పోలీస్‌స్టేషణ్ పరిధిలోని ఎన్‌డిపిఎస్ కేసులో మహబూబ్ సుబాన్ అనే నింధితుడికి 3 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ అనంతపురం ఫస్ట్ ఏడిజె కోర్టు జడ్జి రమేష్ తీర్పు వెలువరించారు. 2020 సంవత్సరంలో ఈ ఘటనపై గుమ్మఘట్ట పోలీస్‌స్టేషణ్‌లో కేసు నమోదైంది. అప్పటి రాయదుర్గం రూరల్ సిఐ రాజా దర్యాప్తు చేపట్టి ఈ కేసులో చార్జి షీట్ దాఖలు చేశారు. అన్ని కోణాల్లో ఈ కేసును సమగ్రంగా విచారించిన జడ్జి నింధితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. పక్కాగా దర్యాప్తు చేసిన సిఐ రాజాను, ప్రాసిక్యూషన్ తరుపున వాదించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మినారాయణరెడ్డి, కోర్టు కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి అభినందించారు.

జిల్లాలో విస్తృత తనిఖీలు

అనంతపురం క్రైం,

ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో త్రీట

04ATP06_04ATP06.qxd 06-02-2023 PM 10:59 Page 1

2025 నాటికి క్షయవ్యాధిని సమాజం నుంచి తరిమికొడదాం

- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపు - జిల్లాలో మొదటగా సహకరించిన రాప్తాడు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిజేసిన జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి

అనంతపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త బ్యూరో

2025 నాటికి క్షయవ్యాధిని సమాజం నుంచి తరిమి కొడదామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ ఆభయాన్ కార్యక్ర మంలో భాగంగా రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని 40 మంది క్షయ వ్యాధి గ్రస్తులకు దాదాపుగా వెయ్యి రూపాయలు విలువ కలిగిన పౌష్టికాహారాన్ని శాసన సభ్యులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తన సొంత నిధులతో అందజేశారు. సోమవారం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. 2025 సంవత్సరం నాటికి ఈ సమాజం నుంచి క్షయ వ్యాధిని తరిమికొట్టడానికి సక్రమంగా మందులతోపాటుగా సరైన పౌష్టికాహారం తీసుకుంటేనే సాధ్యమవుతుంది. క్షయవ్యాధి ఉండకూడదనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తూ పటిష్ట అమలుకు చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్రంలో క్షయవ్యాధి లేకుండా చేసేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ప్రస్తుతం ఉన్న క్షయ వ్యాధి గ్రస్తుల కోసం మందులు, పౌష్టికాహారం అందుబాటులోకి తీసుకొచ్చింది. వారి దినచర్యపై అవగాహన కల్పిస్తోంది. బలహీనత వల్ల, పౌష్టికాహారం సరిగా తీసుకోకపోవడం వల్ల ఈ వ్యాధి మరింత దాడి చేసే ప్రమాదముందన్నారు. రోగ నిరోధక శక్తి పెంచు కోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ఆరోగ్యశ్రీ పరిధిలోకి అన్ని రకాల వ్యాధులను చేర్చి పేదలకు ఎటువంటి ఆర్థిక భారం పడకుండా చూస్తున్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక వైద్య పరికరాలను, మౌలిక వసతులను సమకూర్చి, వైద్యం కొరకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారు. అధునాతన క్షయ పరీక్ష చేయడానికి ట్రూ నాట్ పరికరాలను 160 వరకు కొనేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో ప్రజా ప్రతినిధులలో మొదటిగా స్పందించిన ఎమ్మెల్యే క్షయ వ్యాధి నివారణా అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎన్‌జిఒ సంఘం నగర కార్యదర్శి శ్రీధర్‌బాబు, జిల్లా క్షయవ్యాధి నివారణ కార్యాలయ సిబ్బంది శ్రీనివాసులరెడ్డి, శ్రావణి, మహేష్, నాగమణి, జయవర్ధన్; సూరి, శ్రీనివాస్, రేవతి, నిర్మల, వెంకటేష్, సుమన్ పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న క్షయ వ్యాధి గ్రస్తులు

జనమంతా జగన్ వెంటే - ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి

తలుపుల,ఫిబ్రవరి06,ప్రభాతవార్తః

మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమం,అభివృద్ధిని చూసి జనమంతా జగన్ వెంటే నడుస్తున్నారని శాసన సభ్యులు ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి పేర్కొన్నారు.గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో బాగంగా తలుపుల మండల కేంద్రంలోని కుమ్మపేట, టీచర్స్‌కాలనీలలో నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకి కుమ్మరపేట వద్ద ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటి గడపకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా,అని అడిగి తెలుసుకుంటూ ప్రజలు పొందుతున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందచేసి ప్రజలకు నిజమైన, అభివృద్ధి,సంక్షేమాన్ని చూస్తున్నారని, అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు.మన ముఖ్యమంత్రి తన సుదీర్ఘమైన పాద యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు 95శాతం హామీలను నేరవేర్చారన్నారు.తాము చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విదంగా లబ్ది చేకూరుతున్నాయో తెలుసుకునేందుకే గడప గడప కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇంకా ఏమైనా సమస్యలుంటే అక్కడి క్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారన్నారు.కొంతమంది ప్రజలు కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్ళగా వెంటనే అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు,ప్రభుత్వానికి సంభందాలు నెలకొల్పి జన రంజక పాలన మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసున్నారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వాలంటీర్ల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామన్నారు. ముఖ్యంగా పేదరికాన్ని దూరం చేసేందుకే ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఎన్నో మేనిపె స్టోలను పెట్టి ఏ ఒక్కటి నెర వేర్చలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని కించ పరచాలన్న ఉద్దేశంతో బురద జల్లే కార్యక్రమం చేపట్టి ందన్నారు. ప్రజలు మళ్ళీ 2024లో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని ఎన్నుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లోఎంపిపి రఫినా యక్, తలుపుల ఉప సర్పంచ్ డికె.బాబు, మాజీ సర్పంచులు పురుషోత్తంరెడ్డి, ఫయాజ్ అహమ్మద్. సూర్యనారా యణ రెడ్డి, సర్పం చులు షేక్షావలి, మల్లి,నాయకులు గోపాల్‌రెడ్డి, ప్రభు,మౌ ళా ,ప్రభాకర్‌రెడ్డి, పెద్దినాయుడు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

జగన్ ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్దపీట..!

- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి - రూపానాయక్ తండాలో మినరల్ వాటర్ ప్లాంటు ప్రారంభోత్సవం - అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

ఉరవకొండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండాలో 3 లక్షల రూపాయల జెడ్పీటీసీ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన ఆయన 12 లక్షల రూపాయలు నాడు-నేడు నిధులతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవన నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్యం అభివృద్ధి ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నారన్నారు. నాడు-నేడు కింద పాఠశాలలు, వైద్యశాలలు, అంగన్‌వాడీ భవనాలను నిర్మిస్తూ సకల సౌకర్యాలతో ఆధునికీకరిం చడం జరుగుతోందన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలను మెరుగు పర్చడానికి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్య పరిష్కారానికి పైప్‌లైన్లు, ట్యాంకు లు ఏర్పాటు చేయిస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ శుద్ధనీటినే తాగాలన్న ఉద్దేశంతో గ్రామ గ్రామాన మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివాజీ నాయక్, ఎంపీపీ దేవిబాయి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, చాబాల సర్పంచ్ జగదీష్, వైసీపీ నాయకులు వశికేరి రమేష్, ఇంచార్జ్ ఎంపీడీఓ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంటును ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

జగన్ పాలనలో ఎస్సీ, బీసీలకు ఒరిగిందేమి లేదు

- సత్యసాయి జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు బి.కె పార్థసారథి

రొద్దం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం పెద్ద మంతూరు గ్రామ పంచాయతీ పెద్ద మంతూరు, రొప్పాల కొత్తపల్లి గ్రామాల్లో ఇదేమీ కర్మ మన రాష్ట్రా నికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె సార్థ సారథి హాజరైకాగానే గ్రామాల్లో మహిళలు బి.కెకు పూల మాలలు వేసి పూల జల్లులతో ఆహ్వానించి హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బి.కె పార్థసారథి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలనలో ఎస్సీ, బీస్సీలకు పెద్దగా చేసింది ఏమీలేదని చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. జగన్ పాలన మన రాష్ట్రానికి పట్టిన కర్మ అని ధ్వజమెత్తారు. టిడిపి పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మామ మాటలు చెప్పి అధికారం చేపట్టిన జగన్ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మూడేళ్ల పాలనలో ప్రజలు విసిగి వేసారి పోయారన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీస్సీల కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులను పక్కదారి పట్టించి ఆయా వర్గాల ప్రజలకు మోసం చేసారన్నారు. జగన్‌రెడ్డి తుగ్లక్ పాలన కొనసాగిస్తుండడంతో వ్యాపారులు, సామాన్యులు, ఆటో డ్రైవర్లు, ఇలా ప్రతి ఒక్కరిని వదలకుండా వారిపై ఏదో రూపంలో పన్ను వేసి ఖజానా నింపుకు ంటున్న ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని మండిపడ్డారు. ఏది ఏమైనా జగన్ రాక్షస పాలన పట్ల ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు. రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లో టిడిపి అధినేత ముఖ్య మంత్రి కావాలని ఇదేమీ కర్మ కార్యక్ర మంలో ప్రజలు కోరుకుంటున్నారన్నారు. 2024లో ఖచ్చితంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడుకు ప్రజలు కట్టడం ఖాయమని జోష్యం చెప్పారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ నరహరి, జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసిం హులు, మహిళా అధ్యక్షురాలు సుబ్బ రత్నమ్మ, మండల నాయకులు పంచాయతీ నాయకులు ప్రజలు మహిళలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బి.కె

ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు

- మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

అమరాపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండల పరిధిలో బసవన్న పల్లి గ్రామం నందు గడగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి వక్కలిగ చైర్ పర్సన్ నళిని ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నవరత్నాల్లో భాగంగా ఇచ్చిన హామీ లను నేరవేర్చి ప్రతి కుటుంబానికి ఆర్థికంగా చేయూత అందించినట్లు ఆయన తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ఆ కుటుంబానికి అందిన ఆర్థిక సహాయాలతో కూడి లబ్ది కరపత్రాలను అందజేయడం జరిగి ందన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు తమ మద్దతు తెలిపి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు. అదే విధంగా దాసరహట్టిలో రోడ్ల, నీరు, ఇతర సమస్యలను మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకోచ్చారు. ఉపాధి అవకాశాలను కూడా సత్వరమే కల్పిం చడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మహిళలకు తెలిపారు. ఈ కార్యక్రమం నందు కుంచిటి వక్కలిగ డైరెక్టర్ రాజేశ్వరీ శంకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఆర్వోనపల్లి నరసింహమూర్తి, జెడ్పిటిసి స్వారక్క నరసింహ మూర్తి, ఎంపిపి ఈరన్న, వైస్ ఎంఎపిలు కృష్ణమూర్తి,ఎంపిడిఓ మునిస్వామి , గ్రామకార్యదర్శి శ్రీరామ్, రంజీత్‌కుమార్, సీనియర్ నాయకులు దేవరాజ్ యాదవ్, ఎంపిటిసి నరసింహమూర్తి, చిక్కన్న, పిఏసిఎస్ అధ్యక్షులు చిక్కన్న, డీలర్ శివకుమార్, త్రిలోక్‌నాథ్, మద్దనకుంట కెంచెప్ప, డీలర్ తిప్పేస్వామి, హేమా వతి సర్పంచ్ తిప్పేస్వామి, శివానాయక్, సిద్ధేష్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపలో పాల్గొన్న ఎమ్మెల్యే

జగనన్న ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా పని చేయాలి - ఎమ్మెల్యే తిప్పేస్వామి

గుడిబండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని కొంకల్లు ఆంజినేయస్వామి ఆలయం దగ్గర వైకాపా సచివాలయ కన్వీనర్లు, గృహ సారధు లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సచివాలయ కన్వీనర్ల, గృహ సారధులు నిబద్ధతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే వైకాపా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజ లకు వివరించి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిని చేయడమే ధ్యేయంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ శివకుమార్, జడ్పిటిసి భూతరాజు, ఎంపిపి రాధమ్మ, సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్, వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ నాగన్న, మార్కెట్‌యార్డు చైర్మన్ జయరా మప్ప,మార్కెట్‌యార్డు డైరెక్టర్ స్వామి, ఎంపిటిసి రాజన్న, సర్పంచులు ఎంజారేగౌడ్, రంగస్వామి, జగదాంబ కృష్ణ ప్ప, కవితా ఓబన్న,మండల ఎస్సీ సెల్ అధ్య క్షుడు రమేష్, బంజారా సేవా జిల్లా వైస్‌ప్రెసిడెంట్ గిరిధర్, కొంకల్లు వైస్ సర్పంచు సోమశేఖర్, చిగతుర్పి మల్లేష్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వాలెంటీర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఏ తిప్పేస్వామి

సమావేశానికి హాజరైన కన్వీనర్లు, గృహ సారధులు

తడకలేరు బ్రహ్మోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

స్వామివారిని దర్శించుకుంటున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త బ్యూరో

కడకలేరు బ్రహ్మోత్సవంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్ జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మలు పాల్గొన్నారు. అనంతపురం రూరల్ మండలం సోమలదొడ్డి పంచాయితీ పరిధిలోని అశ్వర్థ నారాయణస్వామి బ్రహ్మోత్సవ వేడుకల్లో ఆదివారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మలు పాల్గొన్నారు. ముందుగా వారికి ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సిఎటి ద్వారా 21 సెల్‌ఫోన్‌లు రికవరీ

- బాధితులకు అందజేసిన ఎస్‌పి

పుట్టపర్తి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త

చోరీకి గురైన, పోగొట్టుకున్న 21 సెల్‌ఫోన్‌లను సిఎటి (కాల్ అనలిస్ట్ టీం) రికవరీచేసింది. సోమవారం నాడు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని ఎస్‌పి కార్యాలయంలో ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ బాధితులకు వాటిని అందజేశారు. 3.50 లక్షలు విలువ చేసే 21 సెల్‌ఫోన్‌లను రికవరీ చేసినట్లు ఎస్‌పి తెలియజేశారు. చోరీకి గురైన సెల్‌ఫోన్ బాధితులు అందించిన ఫిర్యాదుల మేరకు విచారణ చేపట్టడం జరిగిందని, వీలైనంత త్వరగా వాటిని రికవరీ చేసి బాధితులకు అందించడం జరుగుతోందన్నారు. వాటిని తమకు అందజేస్తున్న ఎస్‌పితో బాధితులు ఆనందాన్ని పంచుకున్నారు. ఎవరైనా సరే చరవాణీలను పొగొట్టుకున్నచో 63058004 26 నెంబర్‌కు తమ మొబైల్ యొక్క వివరాలను వాట్సప్ ద్వారా తెలియ పరచవచ్చన్నారు. సిఎటి పోలీస్ ప్రత్యేక బృందం ఆర్‌ఎస్‌ఐ వెంకేశ్వరరావు సిబ్బంది రవి, శీను, చంద్రశేఖర్ రెడ్డిలను ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్, ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్‌లు అభినందించారు.

బాధితులకు సెల్‌ఫోన్‌లను అందిస్తున్న దృశ్యం

రికవరీ చేసిన ఫోన్లు

నేడు లేపాక్షిని సందర్శించనున్న జి-20 ప్రతినిధులు

- విద్యుత్ దీపకాంతుల్లో ఆలయం - ఏర్పాట్లను పరిశీలించిన సబ్ కలెక్టర్, డిఎస్‌పిలు

లేపాక్షి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయాన్ని మంగళవారం సాయంత్రం జి-20 ఉన్నతాధికారులు సందర్శించనున్నారు. 20 దేశాల నుండి 60 మంది ఉన్నతాధికారులు సందర్శించనున్నారు. సోమవారం సాయంత్రం పెనుకొండ సబ్‌కలెక్టర్‌తో పాటు కదిరి, పుట్టపర్తి డిఎస్‌పిలు భవ్యకిషోర్, యశ్వంత్ తదితరులు ఆలయం పరిసరాలను, పోలీసు బందోబస్తు ఏర్పాట్లపై ఆరా తీశారు. అదేవిధంగా పురావస్తుశాఖ సహాయ సంచాలకులు గోపినాథన్, సిఎ బాలక్రిష్ణారెడ్డిలు కూడా ఆలయం ప్రాంగణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కిందిస్థాయి సిబ్బందికి సూచించారు. దేశ విదేశాల నుండి వస్తున్న ఉన్నతాధికారులకు ఎలాంటి సమస్య ఎదురు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోనున్నారు. అనంతరం ఆర్‌కెహెచ్ ఫంక్షన్‌హాల్‌లో డిఎస్‌పిలు పోలీసులతో సమీక్షించారు. ఈ సందర్భంగా డిఎస్‌పిలు మాట్లాడుతూ మంగళవారం ఉదయం 9 గంటలకు ఆంధ్ర సరిహద్దులోకి జి-20 ఉన్నతాధికారులు రావడం జరుగుతుందన్నారు. అక్కడి నుండి చిలమత్తూరు, లేపాక్షి జాతీయ రహదారి మీదు గా మడకశిర, కర్నాటకలోని పావగడ సమీపంలో వున్న తిరుమణిలో వున్న సోలార్‌ప్లాంట్ సందర్శనకు వెళతారని వారు పేర్కొన్నారు. దాదాపు 400 మంది పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, వంద మీటర్లకు చొప్పున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. జి-20 బృందానికి ఎలాంటి సమస్య ఎదురు కాకుండా చూడాలన్నారు. అనంత రం తిరుమణి నుండి లేపాక్షి ఆలయానికి సాయం త్రం 4 గంటలకు విచ్చేస్తారని పేర్కొన్నారు. 4 నుండి 4. 45 గంటల వరకు ఆలయాన్ని సందర్శించడం జరుగుతుందన్నారు. అయితే ఆలయం లోకి ఉదయం నుండి సాయంత్రం వరకు మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులకు ప్రవేశాలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ కాంతులతో అలంకరించారు. ఆర్చ్ గేట్ నుండి ఆలయం వరకు భారికేడ్లను కూడా ఏర్పాటు చేశారు. రోడ్లకు ఇరువైపులా రంగుల బట్టలతో పూర్తిగా కప్పేశారు. జి-20 ఉన్నతాధికారులు లేపాక్షిలోకి అడు గుపెట్టినప్పటి నుండి అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు డిఎస్‌పిలు తెలిపారు. అదేవిధంగా సాయంత్రం పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ లేపాక్షిలో జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్షించి తహశీల్దార్ బాబును పలు విషయాలపై చర్చించారు.

. ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న దృశ్యం

జగనన్న పాలనలో అభివృద్ధి శూన్యం

- మాజీ మంత్రి పల్లె

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త

జగన్ పాలనలో అరాచకాలు, దౌర్జన్యాలు పెరిగి పోయాయని, అన్ని వర్గాల ప్రజలు ఇదేమి ఖర్మరా బాబు అని బాధపడు తున్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని బడేనాయక్ తాండా లో ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పల్లె పాల్గొన్నారు. తండా ప్రజలు పల్లెకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, పేదలకు కడుపునిండా అన్నం పెట్టే అన్నక్యాంటీన్లు రద్దు చేశారని, గృహ నిర్మాణాలకు 1.80 లక్షలు ఏ మూలకు చాలదని, 5 లక్షలు పెంచాలని అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు మాత్రమే బాగుపడు తున్నారని, రాష్ట్రాన్ని అప్పులలో ముంచుతున్నాడని జగన్మోహన్‌రెడ్డి పాలనపై మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబు పాలన కావాలం టున్నారని, 2024 ఎన్నికలలో టిడిపి విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజి నేయులు, నాయకులు ఓబులేసు, గజ్జల వెంకటరాముడు, సామకోటి ఆదినారాయణ, బేకరీ నాయుడు, మాల మనోహర్, తదిరతులు పాల్గొన్నారు.

పోలీస్ స్పందనకు 63 ఫిర్యాదుల

పుట్టపర్తి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ స్పందనలో 63 ఫిర్యాదలు అందజేశారు. జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్, ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్‌లు బాధితుల నుండి సోమవారం నాడు ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలపై బాధితులకు స్పందన ద్వారా తమ స్యలను వివరించి ఫిర్యాదులు అందజేశారు. సైబర్ క్రైంలు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, ఉద్యోగ మోసాలు, అత్తారింటి/భర్త వేధింపులు, బెదిరింపులు, దాడులు వంటి పలు సమస్యలపై 63 ఫిర్యాదులు నేరుగా ఎస్‌పి అందజేశారు. ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో అధికారులకు ఎస్‌పి ఫోన్‌ద్వారా సంభాషించి పోలీస్ పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి సిఐ రవీంద్రనాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ

గాండ్లపెంట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మల్లమీదపల్లి నందు రూ. 2.50 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థానిక కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో కదిరి నియోజకవర్గంలో ప్రస్తుతం రెండు సబ్‌స్టేషన్‌ల నిర్మాణం చేపట్టబోతున్నామన్నారు. నంబులపూలకుంట మండలం జౌకల గ్రామం నందు ఒకటి, మలమీదపల్లి సబ్‌స్టేషన్ రెండవదన్నారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణానికి అడిగిన వెంటనే రోడ్డు ప్రక్కనే గల ఒక ఎకరాన్ని విధ్యుత్ శాఖకు రిజిస్టర్ చేయించిన ముబారక్‌ను ఎమ్మెల్యే అభినందించారు. జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత అపారమైన వర్షాలు కురవడం, భూగర్భ జలాలు పెరగడం, బోర్లలోనూ బావులలోనూ పుష్కలంగా నీటిధార ఉండటం వల్ల పంటలు వేసుకునేందుకు రైతన్నలకు విధ్యుత్ అంతరాయం నివారించేందుకు గాను ఈ సబ్ స్టేషన్‌ల నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. ఈ నిర్మాణానికి రైతాంగం కూడా సహకరించాలని, మీ సహకారంతోనే వోల్టేజ్ సమస్య నుండి గట్టెక్కుతామన్నారు. మరో నాలుగు సబ్‌స్టేషన్‌లకు ప్రపోజల్స్ పంపామని వాటిని కూడా త్వరలోనే నిర్మించుకోబోతున్నామన్నారు. ఈ నిర్మాణాలు పూర్తయిన తర్వాత రైతాంగ మంతా పూర్తిస్థాయిలో పంటలు పండించుకునేందుకు వీలవుతుందన్నారు. ఈ నిర్మాణాన్ని చేపడుతున్న విధ్యుత్ అధికారులకు వారికి సహకరిస్తున్న రైతాంగానికి ప్రత్యేక అభినంద